## పదిలో ఉత్తమ ఫలితాలకు కృషి : డీఈవో

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయనున్నట్లు నూతన జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యాశాఖ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన రాజేంద్రప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మార్చిలో నిర్వహించనున్న పది పరీక్షలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేయడంతో పాటు ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల సహకారంతో పనిచేయనున్నట్లు తెలిపారు.

# వేతనాల పెంపునకు అంగన్వాడీల పోరు..

- నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

దీర్ఘకాలికంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ అంగన్వాడీ మూడు యూనియన్ల సంయుక్తల పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళనకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు సమాయత్వం అవుతున్నారు. ఏళ్ల తరబడీ పనిచేస్తున్న అంగన్వాడీలు కనీస వేతనాలకు నోచుకోవడం లేదు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల జీతాల పెంపు విషయం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అంగన్వాడీ కార్యకర్తలు నెలకు రూ. 11,500, ఆయాలకు రూ. 7,000లు మాత్రమే ఇస్తున్నారు.

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీసవేతనం నెలకు రూ. 26వేలు ఇవ్వాల్సి ఉందని కానీ ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోవడాన్ని అంగన్వాడీలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చాకరీ బారెడు- జీతం బిత్తెడు అనే చందంగా రాష్ట్రంలో అంగన్వాడీల పరిస్థితి. ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన నేతలు అంగన్వాడీల అందోళన కార్యక్రమాల్లో పాల్గొన్ని తాము అధికారంలోకోస్తే జీతాల పెంపు, ఇఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకార్యరాలు కల్పిస్తామంటూ ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి దాదాపు రెండేళ్ళు గడస్తున్నా అంగన్వాడీ సమస్యలను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ యూనియన్లు సంయుక్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటున్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాయి.

జీతాలు పెంచకపోగా రోజుకో కొత్త యాప్ తీసుకొచ్చి అంగన్వాడీలపై పనిభారం పెంచుతున్నారు. పౌష్టికాహారం, చంటి బిడ్డలకు చదువులు చెప్పడంతో పాటు ప్రభుత్వం నూతనం తీసుకొచ్చిన యాప్‌ల నమోదు అంగన్వాడీలకు తలనొప్పిగా మారింది. 2019 నుండీ వేతనాల పెంపు కోసం ఫోరాటం చేస్తూన్నా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2023లో 42 రోజుల పాటు నిర్వహించిన చారిత్రాత్మక సమ్మె సందర్భంగా నాటి ప్రభుత్వం అంగన్వాడీల జీతాలను 2024 జూలై నుండీ పెంచుతామన్ని హామీ ఇచ్చింది. కుటమి ప్రభుత్వం అంగన్వాడీల విషయంలో నాచ్చుడి ధోరణి అవలంభిస్తోంది. మినీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను సైతం పరిష్కరానికి నోచుకోవడం లేదు. అంగన్వాడీల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరశిస్తూ జిల్లాలోని 12 ప్రాజెక్టులకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, మిని వర్కర్లు, హెల్పర్లు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఆందళనకు భారీ ఎత్తున సిద్ధమౌతున్నారు.

**అంగన్వాడీల డిమాండ్స్ ఇవే..**

వేతనం రూ. 26వేలు ఇవ్వాలి, పెండింగ్‌లో ఉన్న 1,810 మినీవర్కర్లకు చదువుతో సంబంధం లేకుండా మెయిన్ సెంటర్లుగా మార్చాలి, హెల్పర్ల ప్రమోషన్స్ నిర్థిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి, అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా రూపొందించాలి, సెంటర్ నిర్వహణ కోసం 5జి ఫోన్స్ ఇవ్వాలి, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి, గ్రాట్యూటీ కోసం గైడ్‌లైన్స్ రూపొందించాలి, వేతనంతో కూడి మెడికల్ సెలవులు మంజురు చేయాలి, అంగన్వాడీ లబ్దిదార్లకు ఇచ్చే కందిపప్పు, ఆయిల్ క్వాలిటీపెంచాలి, ప్రీస్కూల్‌ను బలోపేతం చేయాలి, తల్లికి వందనం పథకాన్ని ప్రీస్కూల్ పిల్లలకు అమలు చేయాలి, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో ఉండేలా జీవో ఇవ్వాలి. పై డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ఆందోళలనకు పూనుకుంటున్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల ఆందోళన (ఫైల్ ఫోటో)

## విజయపురం ఎంపీపీగా లక్ష్మీపతిరాజు

**ప్రజాశక్తి- విజయపురం:** చిత్తూరు జిల్లా విజయపురం మండలం ఎంపీపీ ఎన్నిక త్రీవఉత్కంఠను రేపింది. అనూహ్య పరిణామాల మధ్య టీడీపీ అభ్యర్థి డి. లక్ష్మీపతి రాజు ఎంపీపీగా ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత ఎన్నికలు జరిగాయి. అధికార, ప్రతిపక్షాలకు సమానంగా సీట్లు రావడంతో అధికారులు లాటరీ ద్వారా ఎంపీపీని ఎన్నుకోవడం జరిగింది. ఇక్కడ మొత్తం 8 స్థానాలు ఉండగా వైఎస్సార్‌సీపీ, టీడీపీకి చేరో 4 ఎంపీటీసీ స్థానాలు దక్కించుకున్నాయి దీంతో లాటరీ పద్దతీలో ఎంపీపీ ఎన్నుకోవడం జరిగింది.



ఎంపీపీ లక్ష్మీపతి రాజును సత్కరిస్తున్న దృశ్యం

**ప్రజాస్వామ్యం ఖూనీ చేసి ఎంపీపీ ఎన్నికలు: ఆర్కేరోజా**

ప్రస్తుతం నింద్ర, విజయపురం మండలాల్లో నిర్వహించిన ఎంపీపీ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నిర్వహించిన ఎన్నికలని అందులో గెలిచినవారు పొలిటికల్ బఫూన్లని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఎంపీపీ ఎన్నికలు జరిగిన తీరుపై గురువారం విలేకర్ల సమావేశంలో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. న్యాయబద్దంగా జరగాల్సిన ఎన్నికలను వెన్నపోటు రాజకీయాలు చేసి నిర్వహించారన్నారు. టీడీపీ నేతలు రౌడీయిజం చేసి లోపలకు వెళుతుంటే చోద్యం చూసిన డీఎస్పీ, సీఐ, పోలీసులు వైఎస్సార్‌సీపీ వారికి 144 అంటూ దూరంగా పంపేశారన్నారని ఆరోపించారు.

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రోజా

విజయపురంలో లక్కీడిప్ చిన్నబిడ్డతో తీయమని చెప్పారని అలాతీస్తే మంజుబాలాజి అని పేరువస్తే అధికారులు లక్ష్మీపతి రాజు అని ప్రకటించారన్నారు. క్రాకర్స్, పూలదండలు కూడా రెడిగా ఉంచుకున్నారంటే అధికారులు గెలిపిస్తారని వీరికి ముందే తెలిసినట్లుందన్నారు.

**ఎన్నికల అధికారే అమ్ముడుబోయింది: వైసిపి**

నీతినిజాయితీగా ఎన్నికలు నిర్వహించవల్సిన ఎన్నికల అధికారే అధికార పార్టీ నాయకులకు అమ్ముడుబోయిందని కేవీపురం ఎంపిటీసీ బాలాజీ ఆరోపించారు. ఇక్కడ మొత్తం 8 ఎంపిటీసీ స్థానాలు ఉండగా వైఎస్సార్‌సీపీకి నాలుగు ఎంపిటీసీ, టీడీపీకి నాలుగు ఎంపిటీసీ స్థానాలుగా రావడంతో ఎంపీపీ ఎన్నికల లాటరీ ద్వారా ఎన్నుకోవల్సి వచ్చిందని, అయితే లాటరీ ద్వారా మంజు బాలాజీ వచ్చిందని అయితే ఎన్నికల అధికారి వాటిని దాచిపెట్టి లక్ష్మీపతి రాజు పేరు చదవడానికి ప్రయత్నించడంతో మంజు బాలాజీ ఎన్నికల అధికారి చేతిలో ఉన్న చీటిని తీసుకొని కెమెరాకు చూపిండం జరిగిందన్నారు. ఎన్నికల అధికారి వాటిని లెక్క చేయకుండా డి.లక్ష్మీపతిరాజు పేరు చదివించిందని, తమకు జరిగిన అన్యాయాన్ని జిల్లా అధికారులతో చర్చించి, కోర్టుకు వెళ్లనున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎంపీపీలు తెలిపారు.

## కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాశక్తి -కుప్పం:**

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన నాల్గోవ సెమిస్టర్ ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్‌పర్సన్ శాంతా నాగరాజు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీకాంలో ఎం.నమిత 10 పాయింట్లు గాను 9.32, ఎండి.అజిజునిస 9.28, బిసిఏలో ఎం.ధరణి 9.18, ఆర్ పూజ 8.72, బీబీఏలో సి.హేమలత 9.07, ఆర్. దేవర్శిని 8.95, బిఎస్సిలో సి.గీతిక 8.81, ఆర్.పావని 8.64, బీఎస్సీలో ఎన్.సంతోష్ 8.26, జే.భరత్ 8.11 పాయింట్స్‌తో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించాలని పేర్కొన్నారు. అదేవిధంగా కాస్ట్ అండ్ మేనేజ్మెంట్‌లో ఇద్దరు విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధించారని పేర్కొన్నారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్, వైస్‌చైర్మన్ సాగర్‌రాజు, ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు.

## 'బిఆర్‌డి'లో అరుదైన శస్త్రచికిత్స

**ప్రజాశక్తి- కుప్పం**

పట్టణంలోని బిఆర్‌డి ఆసుపత్రిలో డాక్టర్ బిఆర్.సురేష్ బాబు ఆధ్వర్యంలో 55 సంవత్సరాల వెంకటేష్, 75 సంవత్సరాల చంద్రికకు ఒకే రోజులో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని సురేష్ బాబు తెలిపారు. జాయింట్ రీప్లేసెమెంట్ సర్జన్స్ డాక్టర్ రఫీక్, డాక్టర్ సతీష్, డాక్టర్ లోకేష్ గౌడ ఈ సర్జరీలో సారథ్యం వచ్చి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారని తెలిపారు. అలాగే సర్జరీలో ఓటీ టెక్నీషియన్స్ ధనశేఖర్, చంద్ర, కార్తీక్, దివాకర్, రోహిత్ పాల్గొన్నారని తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్లు అందించాం : కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):** పారదర్శకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు తెలియజేశారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యసేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ, రైతులకు సేవలు, తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సంసిద్ధత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్‌కి వివరించారు. సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ అవినీతికి తావులేకుండా ప్రజల సంతృప్తిస్తాయిని పెంచేలా అధికారులు పనిచేయాలని, లబ్ధిదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులతో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ, అవినీతికి తావు లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామజిక పెన్షన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని, పారదర్శకంగా ఎన్టీఆర్ భరోసా వివిధ సామాజిక భద్రత పెన్షన్లు అర్హులైన జిల్లాలో, నవంబర్ మాసంలో 2,68,066 మందికి,114.80 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది వివరించారు. జిల్లాలో రేషన్ పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలతో పాటు రైతులకు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. డిఆర్డిఎ పీడీ శ్రీదేవి, డిపిఓ సుధాకర్, డీఎస్ఓ శంకరన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ ప్రారంభం

**ప్రజాశక్తి- తవణంపల్లి**

మండలం నల్లశెట్టిపల్లి గ్రామపంచాయతీలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చేపల పెంపకానికి రూపొందించిన సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ పథకాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. రైతుల పొలాల్లో తక్కువ భూమితో అధిక ఉత్పాదకత సాధించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో మూడు పంటల ప్రయోజనం అందించే సామర్థ్యం ఈ విధానంలో ఉందని తెలిపారు. ఒక ఎకరంలో కేవలం పది శాతం భూమిని మాత్రమే ఉపయోగించి చేపల పెంపకం చేయవచ్చు అని, మిగిలిన 90శాతం భూమిలో రైతులు తమ సాధారణ వ్యవసాయం కొనసాగించవచ్చని వివరించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రైతు ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. ప్రతి రైతు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తవణంపల్లి, ఐరాల మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, హరిబాబు నాయుడు, ఏఎంసి ఛైర్మన్ భాస్కర్ నాయుడు, క్లస్టర్ కన్వీనర్ ఎంఆర్సీ మోహన్ నాయుడు, ప్రవీణ్ నాయుడు, నాయకులు దిలీప్ నాయుడు, సునీల్ చౌదరి, గాంధీ, కిరణ్ చౌదరి, గోపి యాదవ్ పాల్గొన్నారు.

సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీ మోహన్

## ఆటో స్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆటో స్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గురజాల

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ క్రాస్ రోడ్డులో జీజేఎం ఆటో స్టాండ్‌ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆటో డ్రైవర్లతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే నగరంలో మరో రెండు వ్యాపార సంస్థలను ప్రారంభించారు. అనంతరం గిరింపేటలోని శ్రీదక్షిణామూర్తి స్వామి వారిని ఉదయం దర్శించుకుని ఆలయ 21వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రముఖ ప్రవచన కర్త రాధా మనోహర్ దాస్‌ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కొంగారెడ్డిపల్లిలోని శ్రీసాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్.మనోహర్, నాయకులు కాజూరు బాలాజీ, లోకేష్‌రెడ్డి, ఓ.రాందాస్, రాజేశ్వరి, లీలావతి పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిశీలన

**ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం:** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు రీఓపెన్ అయిన పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించారు. గురువారం మండలంకు సంబంధించి 48 అర్జీలపై సమగ్రంగా విచారించారు. ఫిర్యాదుదారులను ఒక్కొక్కరిని కార్యాలయానికి పిలిచి తహశీల్దార్ లోకనాథపిళ్ళై మిగతా అధికారుల సమక్షంలో వారి సమస్యలపై పూర్తి వివారలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కార కోసం సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం 52 కనికాపురంలో ఒక పిజిఆర్ఎస్ అర్జీదారుడి భూమిని పరిశీలించారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఓ

# తిరుపతిలో విద్యార్థుల పండుగ

### నేటినుంచి ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు

- నేడు మహాప్రదర్శన, బహిరంగసభ
- స్వాగత బ్యానర్లతో నిండిన నగరం

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర 25వ రాష్ట్ర మహాసభలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు పాఠశాల నుంచి యూనివర్సిటీ వరకూ 26 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు ఎస్వి ఆర్ట్స్ కాలేజీ నుంచి ర్యాలీ ప్రారంభం కానుంది. బాలాజీ కాలనీ, మహతి సర్కిల్, జ్యోతి థియేటర్, స్విమ్స్ సర్కిల్ మీదుగా నెహ్రై మున్సిపల్ హైస్కూల్‌కు చేరుకోనుంది. ఉదయం 11 గంటలకు బహిరంగసభ ప్రారంభం కానుంది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిమంది హాజరుకానున్నారు. అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు ఆదర్శ్ ఎం.సాజి, శ్రీజన్ భట్టాచార్య, మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నారు. సాయంత్రం 4 గంటలకు తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. ముఖ్య అతిథులుగా తమిళనాడు హైకోర్టు మాజీ జస్టిస్ కె.చంద్రు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ హాజరుకానున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్‌రవి తెలిపారు. 40 ఏళ్ల తరువాత తిరుపతిలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఎస్ఎఫ్ఐ అధినాయకత్వం ఏర్పాట్లలో తలమునకలయ్యింది. సభల విజయవంతానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ముద్రించి ఆవిష్కరించారు. నగర నలుమూలల ఎస్ఎఫ్ఐ బ్యానర్లు ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతినిధుల సభలో జాతీయ నూతన విద్యా విధానం పేదలకు ఏ విధంగా విద్య దూరమవుతుంది? వ్యతిరేకంగా చేయాల్సిన పోరాటాలు రూపుదిద్దుకోనున్నాయి. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానంగా తీర్మానం చేయనున్నారు.సంక్షేమ హాస్టళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసిన తీరును ఎండగట్టనున్నారు. 'డ్రగ్స్ అంతం.. ఎస్ఎఫ్ఐ పంతం' అనే కీలక నినాదంతో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ తిరుపతి ఆధ్యాత్మిక ప్రాంతం నుంచి పిలుపు ఇవ్వనుంది. ఇప్పటికే రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.రామ్మోహన్, కె.ప్రసన్నకుమార్‌లు తిరుపతికి విచ్చేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసి బలైపోయిన పెంచలయ్య అఖండ జ్యోతి నెల్లూరు అయ్యప్పగుడి నుంచి ప్రారంభమై గురువారం సాయంత్రం 5.30 గంటలకు కచ్చపి ఆడిటోరియానికి చేరుకుంది. రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఈ జ్యోతిని ఉద్యమ స్ఫూర్తితో అందుకున్నారు. 'అమర్‌హే' పెంచలయ్య అంటూ నినదించారు.

రాష్ట్ర మహాసభలకు కచ్చపి ఆడిటోరియం సిద్ధం

## 5 జీ ఫోన్లతో విస్తృత సేవలు : ఎమ్మెల్సీ

**ప్రజాశక్తి - కుప్పం:** రాష్ట్రంలో అంగన్‌వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5జీ మొబైల్స్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేగంగా సేవలు అందించేందుకు ఈమొబైల్స్ దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లు, బ్లాక్ కో ఆర్డినేటర్‌లకు 5జీ మొబైల్స్ అందించే కార్యక్రమాన్ని కడ కార్యాలయంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలోని అంగన్వాడీలకు 430 మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీలలో ప్రభుత్వ సేవలకు వినియోగపడేలా ఈ మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పిల్లలు, తల్లుల సంక్షేమం, పౌష్టికాహారం, ఆరోగ్యం, ప్రాథమికవిద్యను అందించే ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసును పెంపొందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, ఏపీ ఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రాజకుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మండల అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, యువత అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## పంచాయతీ విభజన కోసం గ్రామసభ

**ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం:** మండలంలోని వివి పురం పంచాయతీ ఆరిమాకులపల్లె, ఆరిమాకులపల్లె హరిజనవాడ, గంగమ్మ గుడి, వడ్డిండ్లు చెకూరు వారిఇండ్లు, పైనేనివారి ఇండ్లు అంకనపల్లి (ఎస్ఎస్ఆర్ పురం) అంకనపల్లి ఆదిఆంధ్ర వాడ, అంకనపల్లి హరిజనవాడ గ్రామస్తులు వివిపురం పంచాయతీ నుంచి తమ గ్రామాలను వేరుచేసి ఆరిమాకులపల్లె పంచాయతీగా ఏర్పాటు చేయాలని గతంలో సమర్పించిన అర్జీ మేరకు గ్రామసభ నిర్వహించారు. గురువారం సంబంధిత అధికారులతో గ్రామసభలో గ్రామస్తులు మాట్లాడుతూ పంచాయతీ సుదూర ప్రాంతంలో 8 కిలోమీటర్ల దూరంలో ఉందని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు అధికారులకు తెలియజేసి విభజనకు ఏక అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మండలం డిప్యూటీ ఎంపీడీవో నాగరత్నమ్మ, పంచాయతీ సెక్రెటరీ బాలరాజు, సచివాలయ సిబ్బంది, సుబ్రమణ్యం నాయుడు, దాము నాయుడు, విజయేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనాల అభివృద్ధి కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి- పలమనేర్ రూరల్ (గంగవరం):** పలమనేరు నియోజకవర్గస్థాయిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనాల అభివృద్ధి నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, తోటి రవి తెలిపారు. గురువారం మండలంలోని అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించారు. నాయకులు శ్రీనివాసులు, రవికుమార్, రెడ్డప్ప, ఓబుల రాజు మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వ స్థలంతో పాటు నిధులు కేటాయించి భవనం నిర్మించారని అయితే చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేశారని, ఆ విషయాన్ని గమనించిన దళిత, బహుజన నాయకులు అడ్డుపడి ఆక్రమదారుల నుండి స్థలాన్ని రక్షించాలని మండల తహశీల్దార్, పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందనానరు. అంబేద్కర్ భవనానికి కాంపౌండ్ గోడ లేకపోవడంతో రాత్రి వేళ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతోందని ఆరోపించారు. అనంతరం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, కార్యదర్శి, టి.రవికుమార్, కోశాధికారి రెడ్డిప్రసాద్, ఉపాధ్యక్షులు డివి.మునిరత్నం, బి.మహేష్, ఈశ్వర్, పాదం సుబ్రహ్మణ్యం, వేలాయుధం, సహాయ కార్యదర్శులు శివాడి గోవిందు, కత్తి శీను, టీ.మణి, అనిల్, రమేష్, బి.భాస్కర్ మోహన్‌బాబు, కోఆర్డినేటర్లుగా ఆర్.రెడ్డప్ప, ఓబుల్ రాజులను ఎన్నుకున్నారు.

## మహిళలకు ఉచిత కేన్సర్ పరీక్షలు

**ప్రజాశక్తి- యాదమరి:** యాదమరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం సిఎంసి వారి సౌజన్యంతో సర్వేకల్ కేన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మండలం నుండి మహిళలు పెద్దఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత కేన్సర్ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక పిహెచ్‌సిలోసిఎంసి వేలూరు గైనకాలజి విభాగానికి చెందిన డాక్టర్ అనన్య వారి బృందంతో 30 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల లోపు వయసుగల మహిళలకు కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో అధిక సంఖ్యలో కేన్సర్ బారిన పడి మృతి చెందుతున్నారని, ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మరణాలు జరగకుండా నిరోధించే అవకాశం ఉందని తెలిపారు. సిఎంసి గైనకాలజిస్ట్ ఏవో జోయల్ సాహ, సిబ్బంది ఏంజెల్, అన్ను, పిఎస్‌సి సూపర్వైజర్ నిర్మలమ్మ, సూపర్వైజర్ లక్ష్మీపతి సెల్వరాని, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పూర్తి చేయండి

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** చెన్నై- బెంగళూరు జాతీయ రహదారిపై దేవదొడ్డి -దాసర్లపల్లి మార్గంలో నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జి పనులు నెలల తరబడి నిలిచిపోయి ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు పూర్తి కాకపోవడంతో రహదారిపై ప్రమాదాల ముప్పు పెరుగుతోందని, ఇటీవల దాసర్లపల్లి వైపు నుండి ప్రయాణిస్తున్న ఓ కారు బ్రిడ్జి వద్ద ఉన్న గుంతను గుర్తించలేక బోల్తా పడిన ఘటన చోటు చేసుకుందని, కారులోని వారు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. తరచూ ఇటువంటి ఘటనలు స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నాయని వెంటనే బ్రిడ్జి పనులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పంటలపై కొనసాగుతున్న గజదాడులు

### అరటి, కొబ్బరి, మామిడి చెట్లను, వరి పంటను ధ్వంసం చేసిన ఏనుగులు



పంట నష్టం పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారి

**ప్రజాశక్తి- సోమల:** మండల కేంద్రమైన సోమల పంచాయతీ పరిధిలోని మఠం గొల్లపల్లి సమీపంలోని పలువురి పంట పొలాలపై మూడు ఏనుగులు బుధవారం రాత్రి దాడి చేసి వరి పైరును తొక్కి, కొబ్బరి చెట్లను, అరటి చెట్లను, మామిడి కొమ్మలను విరిచివేశాయి. మూడు ఏనుగులు ఈ ప్రాంతంలో సంచరిస్తూ రాత్రి వేళల్లో పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని సోమశేఖర్, రెడ్డిబాబు, దేవేంద్ర రైతులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం నెరుకూరివారిపల్లి ప్రాంతంలో పంట పొలాలపై దాడులు చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఏనుగులు ఇరికిపెంట పంచాయతీలోకి ప్రవేశించి అక్కడ రైతుల పంట పొలాలపై దాడులు చేసి తీవ్రంగా నష్టపరిచాయి. బుధవారం రాత్రి మునిరెడ్డిగారిపల్లె మీదుగా రాజీవ్‌నగర్ కాలనీ పక్కనుండి వెళ్లి మఠం గొల్లపల్లి రైతులకు చెందిన పంటలను ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారి ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన పంటనష్టం గురించి తెలుసుకొని నమోదు చేసుకుని రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**శాశ్వత పరిష్కారం చూపండి: రైతులు**

పొలాలపై ఏనుగుల దాడులు, పంటలను తొక్కివేయడం డ్రిప్ పైపులను బోరు పైపులను ధ్వంసం చేయడం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని, ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మండలస్థాయి నాయకులు అటవీశాఖ అధికారులు చొరవ చూపాలని లేనిపక్షంలో పంటలు చేయడం మానివేసి బీడు భూములుగా వదిలివేయాల్సి ఉంటుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాగు కోరే నాయకులు, అధికారులు ఏనుగుల సమస్యపై దృష్టి సారించాలని రైతుల కోరుతున్నారు.

కొబ్బరి మొక్కలు విరిచి వేసిన ఏనుగులు

## చర్చి అభివృద్ధికి సహకరిస్తా..

**వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి**

**ప్రజాశక్తి- పూతలపట్టు:** మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని వైసీపీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చర్చి డెడికేటెడ్ డే సందర్భంగా క్రైస్తవులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. కుల మతాలకతీతంగా ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. చర్చి కావలసిన అవసరాలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు మాశిలమని, మండల కో ఆప్షన్ మెంబర్ ఖాదరవల్లి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఎస్ఐగా తేజశ్వని

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** కార్వేటినగరం ఎస్ఐగా తేజశ్వని గురువారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. గతంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీస్‌స్టేషన్లో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐగా కార్వేటినగరంలో బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ట్రైనీ ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్ సోమలకు వెళ్లారు. ఏఎస్ఐ గోవిందస్వామి ఆధ్వర్యంలో నూతన ఎస్ఐ తేజశ్వనీకి పుష్పగుచ్చాన్ని అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఘస్తీని పెంచి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

## ఎస్సైగా కెబి.చందన ప్రియ

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా కెబి. చందన ప్రియ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎస్సైగా పనిచేసిన పరశురాముడు ఇటీవల సీఐగా ప్రమోషన్ పొందడంతో గత మూడు నెలలుగా ఎస్సై పదవి ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఉత్తర్వుల మేరకు చిత్తూరు వెస్ట్ పోలీస్ స్టేషన్లో ప్రొబేషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చందన ప్రియను బైరెడ్డిపల్లి ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం గురువారం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు.

## రొంపిచర్ల ఎస్సైగా మధుసూదన్

**ప్రజాశక్తి - రొంపిచర్ల:** రొంపిచర్ల నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా కె.మధుసూదన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సుబ్బారెడ్డిని చిత్తూరు సిసిఎస్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో కల్లూరు ప్రొబేషనరీ ఎస్ఐగా పనిచేస్తున్న కె.మధుసూదన్‌ను రొంపిచర్లకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజలు న్యాయం కోసం నేరుగా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాలని మధ్యవర్తులను ఎవరు ఆశ్రయించకూడదని అన్నారు. న్యాయం అందరికీ సమానమేనని నేరం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. మండలంలోని గ్రామాలలో ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తానని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన యూనియన్ సభ్యులు

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** తెలుగునాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్తూరు ఎన్టీఆర్ బస్టాండు మార్కెట్లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మార్కెట్ యూనియన్ సభ్యులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మధ్యాహ్నం యూనియన్ అధ్యక్షులు కోదండ బాబు, ప్రధాన కార్యదర్శి ఓఎస్.హరి, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి గజమాలతో సత్కరించారు. మార్కెట్లో వ్యాపారస్తుల సమస్యలను ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. టీఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు జగ్గా, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కైగల్‌లో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** మండలంలోని తీర్థం పంచాయతీ పరిధి కైగల్ గ్రామంలో కొత్తగా నిర్మించిన కాలనీలో విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. గురువారం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ నుండి నూతన కాలనీ వరకు విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఏఈ ప్రసాద్ తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్తంభాల ఏర్పాటు, వైర్ల అమరిక పనులు విద్యుత్‌శాఖ సిబ్బంది పర్యవేక్షణలో పూర్తిచేస్తున్నారని వివరించారు. వారి వెంట టిడిపి మండల కార్యదర్శి బిఎం. కిషోర్ గౌడ్, టీడీపీ నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యాక్షన్ ప్లాన్ను విజయవంతం చేయండి

**ఎంఈఓలు విజయకుమారి, శివ రత్నమ్మ**

**ప్రజాశక్తి- సోమల:** ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈనెల 8వ తేదీ నుండి ప్రారంభమైన 75 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో సామర్థ్యాలను పెంచాలని మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమారి, శివరత్నమ్మ అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులకు గురువారం సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ 75 యాక్షన్ ప్లాన్ కింద పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు వరకు చదువుతున్న విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు బేసిక్స్ నేర్పించడం ప్రతిరోజు నేర్పించిన వాటిపై వారికి పరీక్షలను నిర్వహించడం వలన విద్యార్థులలో చదువుకోవాలని ఉత్సాహం నేర్చుకోవాలని తాపత్రయం ఏర్పడుతుందనిపై ఉపాధ్యాయులుశ్రద్ధ వహించి విజయవంతం చేయాలని కోరారు.

**పలమనేరు:** చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిఎఫ్ఎల్ఎన్ 75 రోజుల కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలని, విద్యార్థులకు లీప్‌అప్‌లో నిర్వహించిన సర్వే ఆధారంగా స్కై, మౌంటెన్, స్ట్రీమ్ మూడు విభాగాలుగా విద్యార్థులను విభజించి ప్రతి విద్యార్థికి విద్యలో రాణించేలా 75 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాల సుందరం, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

పలమనేరులో..

# ప్రజాపాలనలో కూటమి ప్రభుత్వం విఫలం : పెద్దిరెడ్డి

**ప్రజాశక్తి - రొంపిచర్ల:** ప్రజాపాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలను ఆయన పరామర్శించారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు పేరుతో ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని, సూపర్ సిక్స్ పథకాలు తూతూ మంత్రంగా అమలుచేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందేవిధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఈవిషయం ప్రజలు బాగా గమనిస్తున్నారని అన్నారు. 18 నెలల కాలంలో చంద్రబాబు వైసిపి నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రైతుల పండించిన వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారని, వరి, మామిడి, టమోటా, నిమ్మ, అరటి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గిట్టుబాటు ధర అడిగితే వ్యవసాయం చేయడం వలన ఎవరికి ఉపయోగం లేదని అందరూ మానుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో ప్రజలు రైతులు ఉద్యోగులు ఇప్పటికే విసిగిపోయారని అన్నారు. 18 నెలలకే ఇంత వ్యతిరేకత కనబడడం తాను ఇంతవరకు చూడడం లేదన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# సంతకాలు మీ కార్యకర్తలవే..: టిడిపి

**ప్రజాశక్తి- పుంగనూరు:** రాష్ట్రంలో కోటి సంతకాల రాద్ధాంతం వైసిపి చేస్తోందని, అవన్నీ మీ కార్యకర్తలవేనని తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంఓ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం కోటి సంతకాల వాహనానికి పెద్దిరెడ్డి జెండా ఊపి మీడియాతో మాట్లాడిన వాఖ్యలను టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ ద్వారా ఓ ప్రణాళిక బద్ధంగా విద్య వైద్యం అందించేందుకు కృషి చేస్తుంటే వీరి వింతపోకడ విడ్డూరంగా ఉందన్నారు. కోటి సంతకాల సేకరణ అంటున్నారే విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు సంతకాలు ఏమి చేయలేదే మీ కార్యకర్తలే సంతకాలు చేసుకొని కోటి సంతకాలని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. మీరు ప్రజలను ఎంత మభ్యపెట్టిన మిమ్మల్ని వారు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మోహన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, నూరేష, అఫ్రోజ్, వినోద్, జగదీష్, గంగరాజు, సిద్దన్న, ముజ్జు, నూర్‌బాషా, పర్వేజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్ రాయల్

# తెలుగు భాష పట్ల అభిరుచి పెంచాలి

**తులసీనాథం నాయుడు**

**ప్రజాశక్తి- పలమనేర్ రూరల్ (గంగవరం):** విద్యార్థులు కళలతోపాటు తెలుగు భాష పట్ల అభిరుచి, అనురక్తిని బాలోత్సవం పెంచిందని బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు, యుగంధర్ బాబు అన్నారు. గురువారం గంగవరం సాయిగార్డెన్ సిటీలోని కళామందిర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల ఆరవ తేదీన పలమనేరులో 3వేల మందితో పలమనేరులో బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని, ఇందులో 160మంది శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారని తెలిపారు. అలాగే 182 మంది వివిధ వేషధారణలతో అలరించారని, 150 మంది ఏకపాత్రాభినయం చేసి ఔరా అనిపించారని అన్నారు. అలాగే 170మంది చిత్రలేఖనంలో పాల్గొని అప్పటికప్పుడు ఇచ్చిన అంశంపై గీసిన చిత్రాలు ఆలోచింపజేశాయని, చదరంగంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని అన్నారు. ఇవి కాకుండా విద్యార్థులలో తెలుగుభాష పట్ల అభిరుచిని కలిగించేలా వారిలో ఉన్న తెలుగు భాషా ప్రావీణ్యాన్ని పరీక్షించే విధంగా 11రకాల అంశాలలో నాలుగు విభాగాలుగా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలోత్సవ కార్యనిర్వాహక సభ్యులు జీవీ.రమణ, మాధవరెడ్డి, పుష్ప, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, సిద్ధార్థ, హిమజ, శ్రీపురం సీతారామయ్య, యల్లంపల్లి నరేంద్రబాబు, బాలాజీ, ఆనందబాబు, జెటిడి ధనంజయ, పిపిఎస్ నరసింహులు, గిరిధరమూర్తి, హెల్పింగ్ హాండ్స్ శివ పాల్గొన్నారు.

# పంటలపై సమగ్ర సస్యరక్షణ పాటించాలి

**డాట్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామక్రిష్ణారావు**

**ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు:** పంటలపై రైతులు సమగ్ర సస్యరక్షణ విధానాన్ని పాటించాలని జిల్లా డాట్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామక్రిష్ణరావు తెలిపారు. గురువారం మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో చిత్తూరు ఆత్మ బిటిఎం ఆధ్వర్యంలో వరి, వేరుశనగ, చెరకు, మిరప పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామక్రిష్ణరావు మాట్లాడుతూ రైతులు వేసవికాలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపి వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలన్నారు. పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన పురుగు మందులను పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు ఆత్మ డిపిడి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటలు, పండ్ల తోటలు, సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. పట్టుశాఖ, సంయుక్త సంచాలకులు పద్మ మాట్లాడుతూ మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకం గురించి, పట్టు శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఈ పంట నమోదు బుకింగు, వ్యవసాయశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. చిత్తూరు ఆత్మ బిటిఎం దేవేంద్ర మాట్లాడుతూ ఆత్మ చిత్తూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. తర్వాత వరి పంట, అరటి తోటలను సందర్శన చేసి పురుగులు, తెగుళ్ల నివారణ గురించి సైంటిస్ట్ రైతులకు తెలియజేశారు. పాపిరెడ్డిపల్లె సర్పంచ్ పార్థసారథి రెడ్డి, విఎఎ కవిత పాల్గొన్నారు.

## 10 మందికి రూ.లక్ష జరిమానా

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 10 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని గురువారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున, మొత్తం రూ.1,00,000లు జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు, రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ప్రజాశక్తి- చౌడేపల్లి:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు తీవ్రగాయాల పాలైన సంఘటన చౌడేపల్లిలో గురువారం చోటుచేసుకుంది. సంతగేటు వీధి నుంచి ఆమెనిగుంటకు వెళ్లే మార్గంలో కందికుంట కట్టపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సోమల మండలం ఎర్రనాగులపల్లికి చెందిన రామ్మోహన్‌కు కాలు విరిగిపోగా మరొకరు పులికోనవంక సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని 108ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ రామ్మోహన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కార్యకర్తల మృతికి మాజీ మంత్రి నివాళి

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ముత్తయ్య (64) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి గ్రామానికి చేరుకుని ముత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్‌రాజు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, ఎంపీటీసీ మురగయ్య, మాజీ సర్పంచ్ అంకయ్య, సీనియర్ నాయకుడు ఆశీర్వాధం, ఎస్సీ సెల్ నాయకుడు మాసులామణి పలువురు ఉన్నారు. ఎస్ఆర్.పేట పంచాయతీ కొత్తఇండ్లు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు జేజేలురెడ్డి తండ్రి వెంకటస్వామిరెడ్డి గతవారం మృతి చెందారు. గురువారం జరిగిన కర్మక్రియలకు నారాయణస్వామి హాజరై వెంకటస్వామిరెడ్డి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

**ఎస్ఆర్ పురం :** మండలంలోని వెంకటాపురం పంచాయతీ పొదలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కస్తూరమ్మ మృతదేహానికి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కలతూరు నారాయణస్వామి స్థానిక సర్పంచ్ విజయ ఏకాంబరం, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మనీ, నాయకులు జనార్ధన్, అమృత రాజ్ పాల్గొన్నారు.

## జ్వరముంటే ఏలీస్ టెస్టులు చేసుకోవాలి

**హెల్త్ అసిస్టెంట్ శరత్ కుమార్**

**ప్రజాశక్తి- బంగారుపాలెం:** జ్వరం ఉంటే ఎలీస్ టెస్టులు చేసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ శరత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ముంగరమడుగు, నలగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికన్నా జ్వరం ఉంటే ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేసుకోవాలని తద్వారా జ్వరం నయమయ్యేందుకు తగిన మందులు అందించడం జరుగుతుందన్నారు. కొత్తగా వస్తున్న వైరస్ వలన జ్వరం అధికంగా ఉంటుందని, మెదడుకు హాని కలిగించే అవకాశముందని తప్పనిసరిగా వైద్యపరీక్షలు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రభాకర్ నాయుడు, కుసుమ పాల్గొన్నారు.

## ఎస్‌టియు నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**మండల అధ్యక్షులుగా ఎస్.భాస్కర్**

**ప్రజాశక్తి- సోమల:** సోమల మండల ఎస్‌టియు మండల అధ్యక్షులుగా ఎస్.భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రమైన సోమలలో నిర్వహించిన ఎస్టీయూ సోమల మండలశాఖ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల పరిశీలకులుగా మోహన్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా ఎస్.భాస్కర్, జనరల్ సెక్రెటరీగా శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా డి.రామమోహన్, గౌరవ అధ్యక్షులుగా కే.సుబ్రహ్మణ్యంలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల మాజీ అధ్యక్షులు గంగిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మోహన్ యాదవ్ మధుసూదన్, జిల్లా నాయకులు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.

## చిట్టిరెడ్డిపల్లిలో పశువైద్యశిబిరం

**ప్రజాశక్తి- చౌడేపల్లి:** మండల పరిధిలోని చిట్టిరెడ్డిపల్లిలో గురువారం పశువులకు గర్భకోస చికిత్స వైద్య శిబిరాన్ని రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఆధునిక శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన, లింగ స్టోరేజ్ వినియోగంపై రైతులకు మార్గదర్శనం ఇవ్వడం జరిగింది. పుంగనూరు సహాయ సంచాలకులు మనోహర్ మాట్లాడుతూ రైతులకు ఏడాదికి ఒక దూడ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. లింగ స్టోరేజ్ సెవన్ రూ.150లకే ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించిందని దీని ద్వారా 95శాతం లేగ దూడలు మాత్రమే పుట్టే అవకాశం ఉందని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దూడల్లో నట్టల నివారణ మందు ప్రాముఖ్యతను వివరించి ఉచితంగా నట్టల నివారణ మందును తాగించడం, ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లను రైతులకు అందించారు. మండల పశువైద్యాధికారి పవన్ కుమార్, అనూష, గోవర్ధన్ రెడ్డి, ప్రసాద్, సురేంద్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్బార్

**ప్రజాశక్తి- ఐరాల :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 12వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజా దర్బార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి డాక్టర్ మురళీమోహన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలపై అర్జీలను నేరుగా ఎమ్మెల్యేకు అందించి సమస్యలను వివరించవచ్చు అన్నారు.